



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 22 మే 2025 పేజీలు 8


### మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి
# నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మాజీ భారత ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎ .రేవంత్ రెడ్డి తోపాటు మంత్రి జూపల్లి కృాఎష్ణారావు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుంట్లూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంట్లూర్ గ్రామానికి చెందిన పిన్నింటి చంద్రసేన రెడ్డి (24), త్రినాథ్ రెడ్డి (24), వర్షిత్ రెడ్డి (24), పవన్ కల్యాణ్ మంగళవారం రాత్రి ఫ్రెండ్స్ ఇంటికి వెళ్లి బుధవారం తెల్లవారు జామున కారులో తిరిగి ఇంటికి వస్తుండగా గ్రామంలోని నారాయణ కాలేజీకి సమీపంలో ఎల్పీజీ బంక్ ఎదురుగా అతి వేగంగా ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొన్నారు. మిగతా 2లో



### ప్రజలకు ఇబ్బంది లేకుండా
## చెరువు అభివృద్ధి పనులు చేపట్టాలి
**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చెరువు అభివృద్ధి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చూడాలని అధికారులకు సూచించారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రాధికారులు, వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులతో నల్లచెరువును పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని చెరువు అభివృద్ధి కొరకు ఇప్పటికే నిధులు మంజూరైన కారణంగా త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు .. అలాగే వర్షాలు పడినప్పుడు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం కాకుండా పైప్లైన్ నిర్మాణం %ఽ% (రిటర్నింగ్ వాల్స్) చేపట్టి దిగువకు నీరు వెళ్లే విధముగా చూడాలని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు డి.ఈ నాగరాజు, జిహెచ్ఎంసి అధికారులు సి.సి చిన్న రెడ్డి నిఖిల్ రెడ్డి , నాగ ప్రియా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# కాప్రాలో అక్రమ నిర్మాణాల దందా



- యథేచ్ఛగా నిబంధనలకు పాతర..
- మున్సిపల్ ఆదాయానికి బాలరాజు, గంగాధర్ల గండి....
- అంతా గంగ పాలు...
- బాలరాజా... బంగారుస్వామీ...



కాప్రా, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ శివార్లలోని కాప్రా సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎక్కడపడితే అక్కడ వెలుస్తున్న అడ్డగోలు నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుం డటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మున్సిపల్ చైన్మెన్లు బాలరాజు, గంగాధర్ వంటి కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ, అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరికి అధికారులు, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పద్మశాలి టౌన్షిప్లో పద్మవ్యూహం - కాలనీ సభ్యులే అక్రమాలకు పాల్పడు తుం డటంపై మిగతా 2లో



# కాప్రాలో అక్రమ నిర్మాణాల దందా

**మొదటి పేజి తరువాయి :**

ఆందోళనకాప్రా సర్కిల్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్లో అక్రమ నిర్మాణాల దందా మరింత శ్రుతిమించుతోంది. పేరుకు పద్మశాలి టౌన్షిప్ అయినా, ఇక్కడ రియల్టర్లు, బ్రోకర్లదే రాజ్యమని తెలుస్తోంది. నిబంధనలకు తిలోదకాలిచ్చి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, ఈ అక్రమ నిర్మాణాలకు స్వయానా కాలనీ సొసైటీ సభ్యులే పూనుకుంటున్నారని, ఇది పద్మశాలి టౌన్షిప్ ప్రతిష్ఠను మంటగలుపుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మేస్త్రీలే బిల్డర్లుగా మారి... నిబంధనలకు పాతరేసి నివాస నిర్మాణాలకు అనుమతులు పొంది, కమర్షియల్ షట్టర్లు, అదనపు అంతస్తులు, సెల్లార్లతో వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న ఘటనలు కోకొల్లలు. మేస్త్రీలుగా పనిచేసిన కొందరు వ్యక్తులు, ఒక్కసారిగా బిల్డర్లుగా అవతారమెత్తి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ చెలరేగిపోతున్నారు. జీ+2కు అనుమతులు తీసుకుని, సెల్లార్తో పాటు అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారు. కొందరు అక్రమ నిర్మాణదారులు, తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించుకొని అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటూ తమ ఇష్టానుసారంగా బరితెగింపులకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకొని కూల్చివేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, స్పెషల్ టాస్క్ ఫోర్స్, న్యాక్ వంటి బృందాలు పత్తా లేకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అందిన కాడికి దండుకుంటూ, నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. లక్షల్లో ముడుపులు అందుతుండటంతోనే అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి---**

అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రజల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు. ఇరుకు రోడ్లు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటివి పెను ప్రమాదాలకు దారితీస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాప్రా సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ ఉద్యోగులు, వారికి అండగా నిలుస్తున్న రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**నూతన కమిషనర్ ఆర్.వి. కర్ణన్: సవాళ్లు...**

ఇటీవలే మహానగర పాలక సంస్థ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.వి. కర్ణన్, గతంలో రాష్ట్ర ఆహార భద్రతా విభాగం డైరెక్టర్గా పనిచేసినప్పుడు పరిశుభ్రత ప్రమాణాలను అమలు చేయడానికి పలు రెస్టారెంట్లు, పబ్లు, ఐస్క్రీమ్ పార్లర్లపై దాడులు నిర్వహించి ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆయన నియామకంపై అక్రమ నిర్మాణాల అరికట్టే విషయంలో ప్రజల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. పాత కమిషనర్లు అమలు చేయలేని కఠినమైన చర్యలను కర్ణన్ తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి కోడలు

## -ఆహ్వానించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి లక్ష్మీనారాయణ కోడలు కంజర్ల విజయలక్ష్మి చంద్రకాంత్ దంపతులు కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. బుధవారం జరిగిన చేరికల కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వారితో పాటు ఇతర నేతలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వారు పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, విజయా రెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులున్నారు.



## భారత్‌కు బ్యాంకింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యవస్థను తెచ్చిన 'రాజీవ్ గాంధీ'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత దేశాన్ని సాంకేతిక విద్య, వైజ్ఞానిక రంగాలలో ముం దుకు తీసుకెళ్ళిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతు ల వినోద్ యాదవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మౌలాలి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ...భార త దేశంలో 18 ఏళ్ళకే యువతకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అన్నారు. దేశానికి బ్యాంకింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యవస్థలను తీసుకుని వచ్చింది రాజీవ్ గాందేనన్నారు. తన పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. దేశ సౌభ్రాతత్వం కాపాడటం కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఆయన భారత దేశానికి చేసిన సేవలను వినోద్ యాదవ్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవసాయం, హమీద్, సత్తన్న, అలీజాన్, వెంకన్న, షకిల్, జాన్ బీ, కాసింబీ, పద్మ, యూసుఫ్,మోమిన్, నరసిం హ, దశరథ్ రెడ్డి, పాండురంగాచారి, అజయ్, ముక్తార్, జగదీష్, ప్రేమ్, కుమార్ భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# దివంగత ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

హయత్ నగర్, మేజర్ న్యూస్: దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చిన్న గౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని సాయిబాబా గుడి చౌరస్తా లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కులమాలలు వేసిన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్, మెగావత్ గోవర్ధన్ నాయక్, ఎర్ర మహేందర్, దాసరిమోని శ్రీను, ముద్దగొని నగేష్, ఎల్బీ న గర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మనో జ్, నేనావత్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# కుంట్లూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటి పేజి తరువాయి :**దీంతో చంద్రసేన రెడ్డి, త్రినాథ్ రెడ్డి, వర్షిత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. పవన్ కల్యాణకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా, అతడి పరిస్థితి విషమయంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ఆకట్టుకున్న దేశభక్తి గీతాలు

● దద్దరిల్లిన రవీంద్ర భారతి ● అత్యంత ఆసక్తికరంగా కొనసాగిన కార్యక్రమం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్: శృతిలయ ఫౌండేషన్, సీల్ వెల్ కార్పొరేషన్ సంయుక్త అధ్వర్యంలో రవీంద్ర భారతిలో బుధవారం జై హింద్ ఇండియన్ ఆర్మీ (ఆపరేషన్ సింధూర్) కార్యక్రమం జరిగింది. ముందుగా పహెల్గాంలో అమరులైన వారి కి నివాళిగా కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీల్వెల్ కార్పొరేషన్ చైర్మన్ సేవా సామ్రాట్ బండారు సుబ్బరావు, శృతిలయ చైర్మన్, సేవా రత్న, బొక్కా భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి , ముత్యాల హరికృష్ణ, డాక్టర్ మహమ్మద్ రఫీ, కుసుమ భోగరాజు, స్వర కిరీటి పి. సుభాష్, కళా కిరిటి రాజన్, స్వరత్న శ్రీకృష్ణ ప్రసాద్, శరత్, స్వర రత్న శిరీష, స్వర రత్న లలితా శాంతి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతం భూమి నా దేశం పుణ్యభూమి నాదేశం నమో నమామి, తెలుగువీర లేవరా అనే పాటలు ఆకట్టుకున్నాయి.అద్భుతంగా జరగడానికి కారణమైన సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణను సంస్థ శృతిలయ ఫౌండేషన్, సీల్ వెల్ కార్పొరేషన్ అధినేతలు అభినందిచారు

## మహమ్మద్ అబేద్ అలీని పరామర్శించిన గోపిశెట్టి నిరంజన్ పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీకి చెందిన బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అబేద్ అలీని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, బహదూర్పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజేశ్ కుమార్ కుమార్ పరామర్శించారు. ఫతే దర్వాజా మిశ్రీ గూంజ్ లోని అబేద్ అలీ నివాసం లో ఆయన్ని పరామర్శించారు. ఇటీవలే అబేద్ అలీ మూత్ర పిండంలో సమస్య తో ఆస్పత్రి లో చేరారు. అనంతరం ఆయనకు శాస్త్ర చికిత్స చేశారు. ఈ నేపథ్యంలో అబేద్ అలీ ని గోపిశెట్టి నిరంజన్ తో పాటు పులిపాటి రాజేశ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ జి. కన్నయ్య లాల్, మహమ్మద్ ఇక్బాల్, బారి ఖాన్ తదితరులు పరామర్శించారు.

# హయత్ నగర్‌లో భారీ వర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్లో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి పొడి వాతావరణం ఉండగా, మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హైవే రహదారిపై వరద నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

# తలసీమియా బాధితులకు కామినేనిలో ఉచిత వైద్యసేవలు

## ఉచిత హెమటాలజీ క్యాంపు నిర్వహిస్తున్నామని ఆస్పత్రి డాక్టర్ల వెల్లడి

## రిజిస్ట్రేషన్ కోసం 8985450534 నంబర్‌ను సంప్రదించాలని సూచన




హయత్ నగర్, మేజర్ న్యూస్: తలసీమియా బాధితులకు ఎల్బీనగర్లోని కామినేని ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని కామినేని ఆస్పత్రి పిల్లల వైద్యవిభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎస్. నరసింహారావు చెప్పారు. బుధవారం ఆస్పత్రిలో ఆయా విభాగాల అధిపతులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎన్నర్సింహారావు మాట్లాడుతూ.. తలసీమియా జన్యు సంబంధిత వ్యాధి. పిల్లలు ఎప్పుడూ అలసటగా, బలహీనంగా కనపడుతున్నా, ముఖం పసువు లేదా తెల్లగా మారినా, ఎదుగుదల ఆలస్యంగా అనిపిస్తున్నా, ముఖం ఎముకల ఆకృఎతి అసాధారణంగా మారినా, తరచు జ్వరం లేదా ఇన్ఫెక్షన్లు వస్తున్నా, మూత్రం ముదురు రంగులో ఉంటున్నా వెంటనే తల్లిదండ్రులు గమనించి తలసీమియా సంబంధిత వైద్య పరీక్షలు చేయించాలి అని సూచించారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స ప్రారంభిస్తే పిల్లల ప్రాణాలు కాపాడవచ్చని ఆయన చెప్పారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. ప్రాణాల మీదకు తెచ్చే ఈ వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, ఎప్పటిక ప్పుడు రక్తం ఎక్కించుకోవడం, మందులు వాడడం ద్వారా పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల్లో తలసీమియాపై అవగాహన కల్పించి, పిల్లలకు సంబంధిత పరీక్షలు చేసేందుకు కామినేని ఆస్పత్రిలో ఉచిత హెమటాలజీ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పిల్లలకు పలు విభాగాల డాక్టర్లు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొని, ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు 8985450534 అనే నంబరులో సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో ఆయా విభాగాల అధిపతులు కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్.చన్నావర్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.జయంతి, కన్సల్టెంట్ మెడికల్ హెమటాలజిస్ట్ డాక్టర్ ఎం. శ్రీనివాస్, జెనెటిక్స్, మాలిక్యులర్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనీ క్యూ హసన్, జెనెటిక్స్ కౌన్సిలర్ డాక్టర్ శ్రీలత కొమాండూర్, ఇమ్యునోహెమటాలజీ, రక్తమార్పిడి విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎన్.వివేకానంద్, ఇమ్యునోహెమటాలజీ, రక్తమార్పిడి విభాగం కన్సల్టెంట్ డాక్టర్ అన్నే వునీత్ బాబు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణ మండలిలో విద్యార్థులకు పోటీలు



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో పాఠశాల విద్యార్థులకు పోటీలను నిర్వహించారు.జూన్ 5న జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ నేపథ్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రధాన అంశంగా పోటీలు జరిగాయి.ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలి కార్యాలయంలోని జవహర్ బాల భవనులో బుధవారం నిర్వహించిన డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలకు 250 మందికి పైగా ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు.తమ సృజనాత్మకతను ఉపయోగించి వివిధ చిత్రాలను చిత్రీకరించారు.భూమి, నీరు, గాలి, ప్లాస్టిక్ కాలుష్యం, శక్తి సంరక్షణ, నీటి సంరక్షణ, మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపు, కాలుష్యం నుంచి భూమిని రక్షించే అనేక అంశాలపై చిత్రాలను గీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ హైదరాబాద్ సి.ధర్మేందర్, డ్రాయింగ్ మాస్టర్లు నరేందర్, రాములు, మల్లేశం పాల్గొన్నారు.జూన్ 5న సనత్ నగర్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి విభాగంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని నిర్వాహకులు వెల్లడించారు.

# పెద్ద చెరువులోకి మురుగునీరు అరికట్టేందుకు పనులు ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: వనస్థలిపురం, చింతలకుంట, వివిధ ప్రాంతాల నుండి మనసురాబాద్ పెద్ద చెరువులోకి వస్తున్న డ్రైనేజ్ వాటర్ ని అరికట్టేందుకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పనులు ప్రారంభించారు. బుధవారం కార్పొరేటర్ పనులు ప్రారంభించి, కాలినడకన తిరుగు పర్యవేక్షించారు. కార్యక్రమంలో జలమండలి అధికారి ఏఈ ప్రేమ్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, పాతూరు శ్రీధర్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొరిమి ఓంకారం, పట్టణాధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ సేవలను గుర్తుకు చేసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడిగిరి బాబు, నల్లగంటి మల్లేశం, డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, నర్సింహ, మాజీ కౌన్సిలర్ మంచుకొండ సంజయ్, సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, భూతరాజు వేణు, దశరథ, బెల్లంకొండ శేఖర్, గండూరి జనార్ధన్, బీనపల్లి శేఖర్, వున్నా ధర్మేంద్ర, పన్నాల లింగయ్య, కావలి ఆంజనేయులు, గజ్జల కృాఎష్ణారెడ్డి, ఇరిగి శంకర్, ఇరిగి వెంకటేశం, నల్లక్ కృాఎష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు పల్లవి, కటకం శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ఆవిష్కరణ







హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ కాలేజీ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు రచించిన పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఆయన రాసిన కాలనియల్ ఇండియా: రెసిస్టెన్స్, రీఫార్మ్, అండ్ రెబెలియన్ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకం భారతదేశం యొక్క వలస పాలన కాలంలో జరిగిన ప్రతిఘటనలు, సంస్కరణలు మరియు తిరుగుబాట్లను విశ్లేషిస్తుందని తెలిపారు.



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఖైరతాబాద్ డివిజన్ తెలంగాణ సెక్రటేరియట్ ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు,, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ హైదరాబాద్

# శాంతి కోసం తీవ్రంగా కృషి చేసిన గొప్ప అభ్యుదయవాది సుకుమారన్

## సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో సాంస్కృతిక సహకారం ద్వారా శాంతిని పెంపొందించడానికి తీవ్రంగా కృషి చేసిన గొప్ప అభ్యుదయవాది టి.ఎస్. సుకుమారన్ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా కొనియాడారు. భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న టి.ఎస్. సుకుమారన్ విశాఖ పట్నంలోని తన స్వగృహంలో ఆకస్మికంగా మరణించడం పట్ల సయ్యిద్ అజీజ్ పాషా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్), తెలంగాణ రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసిన టి.ఎస్. సుకుమారన్ సంతాప సభలో సయ్యిద్ అజీజ్ పాషా తోపాటు ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు రేఖల. గోపాల్, ఐపీసో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్, ఇస్కఫ్ రాష్ట్ర నాయకులూ ఎండి. మహబూబ్ తదితరులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టి.ఎస్. సుకుమారన్ మరణం పట్ల అయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసారు. దోపిడీ, వివక్షకు గురైన ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం శాంతియుత ఉద్యమాలు చేసిన ప్రగతిశీలనేత టి.ఎస్. సుకుమారన్ అని తెలిపారు.

# గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు..కార్పొరేటర్ సునీత రాముయాదవ్ వినతి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ లో రోడ్లు, బాక్స్ డ్రైనేజీ తదితర అభివృ ద్ధి పనులు కోసం తగిన నిధులు కేటాయించాలని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆమె, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..నిధులు లేకపోవడంతో గౌతంనగర్ డివిజన్ లో వివిధ మురికివాడలు, కాలనీలలో మౌలిక వసతులు కరువై స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని తెలి పారు. ప్రధానంగా రోడ్లు, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల కోసం అవసరమైన నిధులు కేటాయించా ల్సిన అవసరాన్ని, డివిజన్ లో నెలకొన్న సమస్యలను, చేపట్టా ల్సిన ఇతర అభివృ ద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో కార్పొరే టర్ సుధీర్ఘంగా చర్చించారు. డివిజన్ లో కొనసాగుతున్న అభి వృ ద్ధి పనుల పురోగతిపై ఆమె చర్చించారు. ప్రజల ఇబ్బందులు, అవసరాలను దృ ష్టిలో ఉంచుకుని అభివృ ద్ధి పనులకు నిధులు కేటా యించి సహకరించాలని కార్పొరేటర్ సునీత రాముయా దవ్, జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కోరారు. తన వినతికి ఆయన సానుకూలంగా స్పందించారని, అభివృ ద్ధి పనులకు త్వరలో నిధులు కేటాయిస్తారని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫ్యాషన్ ప్రియులకు నెక్సస్ మాల్ విశేష ఆఫర్లు

nexus
HYDERABAD

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: హైదరాబాద్లోని ప్రముఖ జీవనశైలి గమ్యస్థానమైన నెక్సస్ హైదరాబాద్ మాల్, వేసవి సెలవుల కాలానికి అనుగుణంగా డెనిమ్ మరియు స్నీకర్ ఉత్సవాన్ని ప్రారంభించింది. మే 19 నుండి జూన్ 30 వరకు ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవంలో దేశీయ, విదేశీ ప్రముఖ వస్త్ర బ్రాండ్ల నుండి విస్తృత శ్రేణిలోని డెనిమ్ బట్టలు మరియు మెరుగైన నడక చెప్పులు (స్నీకర్లు) అందుబాటులో ఉంటాయి. సెలవులకు వెళ్లే వారు, కళాశాలలు ప్రారంభానికి సిద్ధమవుతున్న విద్యార్థులు, తమ దుస్తుల శైలిని మార్చాలనుకునే వారు అందరికీ ఇది ఒక మంచి అవకాశం. జారా, మార్క్స్ స్పెన్సర్, వెస్ట్సైడ్, రిలయన్స్ సెంట్రో, లెవీస్, జాక్ జోన్స్, యునైటెడ్ కలర్ ఆఫ్ బెన్నెటన్, నైక్, ప్యూమా, అడిడాస్, స్కెచర్స్, ఆసిక్స్ వంటి అగ్ర దుస్తుల మరియు బూట్ల సంస్థల తాజా నమూనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఉత్సవంలో కొనుగోలు చేసే వారు నెక్సస్ వన్ అనే మొబైల్ అనువర్తనంలో రెండు రెట్లు ప్రోత్సాహక లబ్దులు (రివార్డులు) పొందవచ్చు. అలాగే ప్రత్యేక రాయితీలు, బహుమతులు గెలిచే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇది కుటుంబం మొత్తం కలిసి సందర్శించేందుకు, నిత్యావసర దుస్తులు కొనుగోలు చేయడానికి ఎంతో అనువైన సమయం.

# డివిజన్ అభివృద్ధి కోసమే పార్టీ మారా : కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గతంలో మంజూరైన నిధులతో ఇటీవల ఏర్పాటు చేసుకున్నారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ ,కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు బుధవారం ప్రారంభించి కాలనీవాసులకు అంకితం చేశారు. కాలనీలో 580 మీటర్ల సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య కాలనీ అభివృ ద్ధికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని , మున్ముందు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అభివృ ద్ధి తన బాధ్యతలని గుర్తు చేస్తాయని, డివిజన్ అభివృ ద్ధి చేయాలంటే అధిక నిధులు అవసరమని, అందుకోసమే పార్టీ మారినట్లు తెలిపారు. ఆ మేరకు ఆశించినా నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు.కాలనీ అభివృ ద్ధికి సహకరిస్తున్న కార్పొరేటర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, సతీష్ గౌడ్, స్టార్ నరసింహ, జనార్దన్, యాదయ్య , దోర్నాల విజయభాస్కర్ రెడ్డి, గోల్నం అమర్ నాథ్ యాదవ్ ,మంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వయసు ముంచుకొస్తున్నది వాన మొబ్బులా



శ్రీ రాగ రంజని సుస్వరాల వేదిక కార్యదర్శి కృష్ణ ప్రసాద్ ; అధ్యక్షులు ఆర్.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది. త్యాగరాయగానసభలో జరిగిన ఈ వేడుకలో నిర్వాహకులతో పాటు గురుదత్ ; లక్ష్మి నారాయణ శర్మ ;పీ ఎల్ ఎన్ ఆచార్య ;ఎమ్ ఎల్ ఎన్ రావు మారుతీ రావు ; లక్ష్మి ; లత జ్యోతి ; సుబ్బురెడ్డి పాటలను సమ్మోహనంగా ఆలాపించారు.అచ్యుత యాంకరింగ్ చేశారు.వయసు తరుముకొస్తున్నది వాన మబ్బులా ..ఒయ్యారం ఒలికె చిన్నది మురిపించు చున్నది..చందురును మించు అంద మెలికించు ముద్దు పాపియివే...మొదలైన మధుర గీతాలను సింగర్స్ ఆలపించారు
:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్. భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సంధర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఏజికాలనీ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వారు పుష్పాలతో నివాళులు అర్పిస్తు రాజీవ్ గాంధీ అమర్ రహే, కాంగ్రేస్ పార్టీ జిందాబాద్ అంటు నినాదాలు చేశారు. అనంతరం ఆ పార్టీ నేతలు ఎర్రకృష్ణ కుమార్ మోసిన్ ఖురేషి మాట్లాడుతూ భారతదేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుచాలన్న తలంపుతో ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకవచ్చారు. ఇందులో ఐటి రంగం బలోపేతానికి ఆయన చేసిన కృషి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు మొహ్మద్ సర్ధార్, మొహ్మద్ ఖాజ, యాదగిరి యాదవ్, ఆకాష్ , శ్రీనివాస్, జాహంగీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఫాగింగ్ ... దోమలు పరార్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దోమల నివారణ కొరకు హిమాయత్ నగర్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారుల వెంట ఉంటూ పర్యవేక్షించారు. ఎంటమాలజీ అధికారులు పాగింగ్ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు పాగింగ్ చేపడుతూ దోమల రహిత డివిజన్ గా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంత మాలజీ అధికారులు, ఎ ఈ,డివిజన్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు



కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ (రాచకొండ) ట్రాఫిక్ ఎస్ ఐ సోమనాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపవర్ కంపెనీ వద్ద ట్రాఫిక్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ సలహాలు , సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపవర్ కంపెనీ డైరెక్టర్ సి చిలుకూరి వెంకటేష్,మన్నే త్రినాథ్, దుర్గా ప్రసాద్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

## పేద ప్రజలకు ఈ పథకం అండగా నిలుస్తుంది – సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సీఎంఆర్‌ఎఫ్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. డివిజన్‌కు చెందిన ఇద్దరు, వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన ఒక్కరు సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వార సహాయం కోరుతు దరకాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను సీఎన్.రెడ్డి చేతుల మీదుగా తన కార్యాలయంలో బుదవారం లబ్ధిదారులైన రిజ్వాన సుల్తాన , షేక్ సల్మాన్, మల్లిక భాను ముగ్గురికి 60 వెయిల విలువ గల చెక్కులను అలాగే మహాత్మానగర్‌కు చెందిన రాములుకు 2.5 లక్షల విలువ గల ఎల్‌ఓసి లెటర్‌ను ఆయన అందజేశారు.



రహ్మత్‌నగర్..మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును పురస్కరించుకొని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి బుదవారం తన కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'రాజీవ్' దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు బుధవారం బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ లో నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్య క్రమంలో పాల్గొన్న వారు రాజీవ్ విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...దివంగత రాజీవ్ గాంధీ ప్రధానిగా పని చేసిన సమయంలో దేశానికి ఐటి రంగాన్ని తీసుకుని వచ్చార న్నారు. దేశంలో యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ దే అన్నా రు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశార ని తెలిపారు. అనేక ఆర్థిక సంస్కరణలు అమలు చేసి దేశ ప్రజల మన్ననలు పొందిన గొప్ప విజన్ ఉన్న నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశే ఖర్, బికె శ్రీనివాస్, నోరి సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ, జీవన్ రెడ్డి, ఇందిరా ప్రియ దర్శిని, నాగేష్,శ్రీనివాస్ నాయి, విజయలక్ష్మీ, ఆశ,భాస్కర్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

# అంబటి కృష్ణ మూర్తి పై దాడి దుర్మార్గం - బిసి, ఎస్.సి. ఎస్.టి, మైనారిటీ ప్రజాసంఘాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్, దేశోద్ధారక భవన్ లో ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి పై జరిగిన దాడి గర్హనీయం అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిసి, ఎస్.సి. ఎస్.టి, మైనారిటీ ప్రజాసంఘాల నేతలు పేర్కొన్నారు. నేతలు జై బి రాజు, సత్యం, పోకల కిరణ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, జేమ్స్, భూదాల అమర్ బాబు, గొల్లపల్లి దయానంద, నాగరాజు, కృష్ణ గౌడ్, జనార్ధన్, బండారు శైలజ, పి అరుణ, జ్యోతి, సత్యదేవ్ తదితరులు ఈ దాడి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బషీర్ బాగ్, ఐ.ఎన్.టి.యు.సి (ఆర్) హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులుగా చెప్పుకుంటున్న జి. సంజీవ రెడ్డి అనుచర గుండాలు ఆర్.డి. చంద్రశేఖర్ , ఇంకా కొంతమంది అంబటి కృష్ణ మూర్తి ఆయన కార్యవర్గ సభ్యులపై దౌర్జన్యంగా కేకలు వేస్తూ భౌతిక దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. గత 15 సంవత్సరాలుగా కార్మిక వర్గంలో ముఖ్యంగా అసంఘటిత రంగంలో అంబటి కృష్ణ మూర్తి పనిచేస్తున్నారన్నారు. రోజురోజుకు ఆయనకు ఆదరణ పెరగడం చూసి ఈర్షతో కుట్రతో దాడి చేసిన విధానాన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు బీసీ ఎస్సీ ఎస్టీ మిగతా వివిధ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి




వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజాస్వామ్యాన్ని బతికించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఒక బీసీ నాయకుడు జాతీయస్థాయిలో నాయకుడిగా ఎదగటానికి సహించలేని అగ్రవర్ణాల తొత్తులైన జి. సంజీవ రెడ్డి రౌడీ మూకలు దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. అంబటి కృష్ణ మూర్తి పై దాడి మొత్తం అణగారిన వర్గాల మీద జరిగిన దాడినిగా అభివర్ణించారు . ఈ దాడిని ఒక పిరికిపందల దాడిగా వర్ణిస్తూ ఇటువంటి ప్రజాస్వామ్యంలో ఉండకూడదని అన్నారు. దోషులకు చట్టపరమైన శిక్షను విధించేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేసారు.

# హెచ్‌బీ కాలనీ, నాచారంలో రాజీవ్‌కు ఘన నివాళులు



కాప్రా, మేజర్ న్యూస్: మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం హెచ్ బీ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పత్తి కుమార్, మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్య క్రమంలో హెచ్ బీ కాలనీ డివిజన్ నాయకులు శ్రీనివాస్, జానీ బాయ్, నరేందర్, రాజేష్




తదితరులు పాల్గొన్నారు

నాచారంలో...ఘనంగా రాజీవ్ వర్ధంతి

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు బుధవారం నాచారం లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ ఎండి తోఫిక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి,క్రిష్ణారెడ్డి, రఘు పతిరెడ్డి, రామ్ రెడ్డి,ఎం.శ్రీని వాస్ రెడ్డి, చిలుకానగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు, రామ క్రిష్ణ, అజీమ్, సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, ఫిరోజ్, ఈసుప్, ప్రవీణ్, ఈజామ్, మహిళా అధ్యక్షు రాలు ఉమ, షినాజ్, శ్రీని వాస్, వెంకట్ రెడ్డి, నిజాం, కృపాకర్, కాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతి ముదిరాజ్ జన్మదిన వేడుకలు...

కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి ముదిరాజ్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు పటేల్, శివాలయం చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, రాము ముదిరాజ్ , కంచి రాజ్ కుమార్, ప్రమోద్, బాల్రాజ్, నగేష్, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# లక్ష్మీ దీప్తికి గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి వి.డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నళ్ల లో ప్రచురించినట్టు తెలియజేశారు.డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన డాక్టర్ చీమ శ్రీనివాస్



కాప్రా, మేజర్ న్యూస్:సామాజిక కార్యకర్త, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు పట్లోళ్ల సురేందర్ రెడ్డి, తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, ఆర్కే భూపాల్, జగన్ యాదవ్, భాస్కర్, శివకుమార్ నేత పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్వేత



హైదరాబాద్ మేజర్ న్యూస్ :ఐ ఎస్ సదన్ డివిజన్ లోని కృష్ణ నగర్ కాలనీ లో నూతన సిసి రోడ్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిసి రోడ్ పనులను 15 లక్షల 40 వేల రూపాయలతో ప్రారంభించినట్టు తెలిపారు.నాణ్యత ప్రణాళికతో చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ శిరీష తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, గోల్డ్ శీను, సునీల్, ప్రవీణ్, సత్యం, నవీన్, విజయ్, రమేష్, వంశీ, మహేష్ మరియు పార్టీ సభ్యులు దశరథ్, సుష్మ పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : దేశ సేవకోసం జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదలిన దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వెంగళరావునగర్ ప్రధాన రహదారిలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రవిశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ హత్య కేవలం ఒక నాయకుడిపై జరిగిన దాడి కాదు భారత దేశ స్ఫూర్తిపై జరిగిన దాడి అని, ఆగ్రవాదం విభజించడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. అమర్‌రహే రాజీవ్‌గాంధీ అమర్ రహే రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జైలర్ రంగారావు ప్రొఫెసర్ టివి.రెడ్డి, సారంగారావు, సాంబయ్య, నాగరాజు, మల్లేష్ గౌడ్, సాయి, మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నార్త్ లయన్స్ క్లబ్ ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నార్త్ లయన్స్ క్లబ్ తన 60 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని డైమండ్ జూబిలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. సికింద్రాబాద్, బాలంరాయిలోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్లో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ లయన్. మనోజ్ షా, క్లబ్ మానవతా విలువలు మరియు సమాజ సేవపై చేసిన కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా 60 మంది ప్రభుత్వ పాఠశాలల పేద, మెరిట్ కలిగిన బాలికలకు సైకిళ్లను అందజేసారు. విద్య, వైద్య రంగాలలో సేవలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. ఆనాథలు, అభాగ్యుల కోసం ఆశ్రయ కేంద్రాలు, నైపుణ్య శిక్షణ శిబిరాల ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ వేడుకలకు లయన్స్ క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ లయన్. బాబు రావు, పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్. ఆర్. సునీల్ కుమార్, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్. డి. కోటేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరై క్లబ్ సేవా చరిత్రను ప్రశంసించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఒక చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించడంతో సేవా విస్తృతి మరింత పెరిగింది.క్లబ్ ప్రెసిడెంట్ లయన్. నవీన్ మాజేటి, సెక్రటరీ లయన్. సునీల్ తాటిపల్లి, ట్రెజరర్ లయన్. సుశీల్ కుమార్ నేతృత్వంలో, పి ఐ డి లయన్. ఆర్. సునీల్ కుమార్ చైర్మన్గా డైమండ్ జూబిలీ కమిటీ ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. 250 మందికిపైగా సభ్యులు హాజరైన ఈ వేడుకలో కేక్ కట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవం ద్వారా క్లబ్ తమ సేవా వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్తులో సామాజిక సేవకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించింది

# చిన్నపిల్లలను అడ్డం పెట్టుకొని కక్షపూరితంగా వ్యవహరించడం సహించరానిది

## బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రవికిరణ్ పొనుగుపాట



వనస్థలిపురం,మేజర్ న్యూస్‌:చిన్నపిల్లలను అడ్డం పెట్టుకొని కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించడం సహించరానిదని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రవికిరణ్ పొనుగుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. హయత్‌నగర్ భూలక్ష్మినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, భూలక్ష్మినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రవికిరణ్ మాట్లాడుతూ కాలనీకి చెందిన కొంతమంది పిల్లలు కాలనీలో ఆడుకుంటుండగా సమీప కాలనీకి చెందిన వేణుగోపాల్ అనే వ్యక్తి తన కుమారుడిని దుర్భాషలాడి అతనిపై చేయి చేసుకున్నాడు. దీంతో ఈ విషయం తన కుమారుడు తనకు చెప్పగా కొంత మంది కాలనీ వాసులతో కలిసి సదరు వేణుగోపాల్ ఇంటికి వెళ్లి తన కుమారుడిని ఎందుకు కొట్టావని అడిగిన సందర్భంలో అతడు తమని తీవ్ర పదజాలంతో దూషించాడని తెలిపారు. ఈ క్రమంలో సదరు వేణుగోపాల్ తన కుమారుడిపై దాడి చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో తనపై కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై తను కూడా తన కుమారుడిపై దాడి చేసిన వేణుగోపాల్ పై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. గత కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఓడిపోయిన కొంతమంది వ్యక్తులతో పాటు ఇతర కాలనీలకు చెందిన మరి కొంతమంది వ్యక్తులు తనకు పరువు నష్టం జరిగే విధంగా చిల్లర రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి చిల్లర రాజకీయాలను తనతో పాటు తన కాలనీ సంక్షేమ సంగం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నేరుగా తనతో కాకుండా దొంగల లాగా తనను కించ పరిచే విధంగా తమ కాలనీ వాసులతో పాటు ఇతన కాలనీ సంక్షేమ సంఘాల వాట్సాప్ గ్రూపుల్లో నాపై చిల్లర ఆరోపణలు చేసే కుట్రలు చేయడం హేయమైన చర్య అన్నారు. కాగా ఇరువురిపై పోలీసులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో చట్ట ప్రకారం తాను ఎలాంటి చర్యలకైనా సిద్ధమని ఆయన తెలిపారు. తన పరువుకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై పరువు నష్టం కేసు వేస్తామని రవికిరణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో భూలక్ష్మినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కె. శ్రీధర్, సహాయ కార్యదర్శి సామ దామోదర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు చాగంటి శ్రీనివాస్, సభ్యులు సత్యనారాయణ, రామ్ ప్రకాష్, రితిక్, విజయ, కిషోర్, రంగి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభం కన్వెన్షన్‌లో వైభవంగా నీళ్ల వారి వివాహ వేడుక

## పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన యం.పి ఈటెల, బిసి నేత ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే పద్మారావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్ కుమారుడు హరిచరణ్‌గౌడ్ – శరణ్యల వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మల్కాజ్‌గిరి యం.పి ఈటెల రాజేందర్, రాజ్యసభ సభ్యులు, బిసి నేత ఆర్. కృష్ణయ్య, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, మాజీ యంపి మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్లు, మార్కెట్ కమిటీల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరై నూతన వ ధూవరులను ఆశీర్వదించారు.



# చెక్కుల పంపిణీ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎమ్మార్వో కార్యాలయంలో నలుగురికి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, ఎమ్మార్వో సంధ్యారాణి, ముచ్చకుర్తి ప్రభాకర్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర ముదిరాజ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయికుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## చిన్న పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల చిన్న పెద్దమ్మ దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, సాంబశివరావు, రాంచందర్, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, అనిల్, సంతోష్, గంగాధర్, రవి,శ్రీనివాస్ గుప్తా,మహేందర్,తైలి కృష్ణ,రంగస్వామి,మల్లేష్ ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. భారత దేశం మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి రోజును పురస్కరించుకొని బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన రాజీవ్ గాంధీ చిత్ర పటం వద్ద పుష్పాలతో నివాళులు అర్పించారు. బోరబండ సైట్ 2లో గల పార్టీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దేవేందర్, సంతోష్ , ఖలీల్, మున్న, కృష్ణ , రషీద్, రవి, అన్సర్ హిదాయత్, వెంకట లక్ష్మీ, జరినా, కవిత, షన్ను తదితరులు పాల్గొన్నారు.

# కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స కోసం రోబోటిక్ సర్జరీ ప్రారంభించిన : స్టార్ హాస్పిటల్స్

## ఖచ్చితత్వం కరుణతో కీళ్ల సంరక్షణను పునర్నిర్వచించడం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : నమ్మకం, క్లినికల్ ఎక్సలెన్స్ ఎన్నో ఆధునిక ఆవిష్కరణల వారసత్వం తో, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వేలాది మందికి స్టార్ హాస్పిటల్స్ ఆశాకిరణంగా నిలిచింది. ఆసుపత్రి యొక్క కీళ్ల మార్పిడి బృందం రోగికి ముందుగా నిర్వహించే పరీక్ష విధానం ద్వారా స్థిరంగా అత్యుత్తమ ఫలితాలను అందిస్తోంది.వైద్య సాంకేతికతలో ఆధునికత ,అందుకు అనుగుణంగా నిర్వహించిన పరీక్షించవు శస్త్రచికిత్స లో నైపుణ్యం అధిక ఫలితాల అందిస్తుంది. న్యూ జనరేషన్ రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ప్రారంభించడం తోస్టార్ హాస్పిటల్స్ కీళ్ల సంరక్షణను మరో స్థాయికి తీసుకెళ్తోంది.నానక్ రాంగూడలోని స్టార్ హాస్పిటల్స్‌లో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్ ఇలా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు, “మోకాలి నొప్పి సాధారణ జీవనశైలి లో వ్యాధిగా మారుతోంది – ఒకే చోట కూర్చుని పనిచేసే అలవాట్లు దాని వల్ల ఊబకాయం చిన్న వయసులో వృద్ధాప్యం వల్ల ఇది జరుగుతుంది. ఇది కీలును ప్రభావితం చేయడమే కాదుబీ ఇది ఒకరి కదలిక,ఏకాగ్రత జీవితాన్ని ఆస్వాదించే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. ఈ కొత్త తరం రోబోటిక్ వ్యవస్థ అసాధారణమైన ఖచ్చితత్వం కనీస గాయంతో శస్త్రచికిత్సలు చేయడానికి మాకు అవకాశం ఇస్తుంది, ఇది వేగం గా కోలుకోవడానికి, తక్కువ నొప్పికి మెరుగైన దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తుంది. ఇది వ్యక్తిగత ఆర్థోపెడిక్ సంరక్షణలో గణనీయమైన పురోగతి కనబరుస్తోంది. రోగులు వారి జీవితాలలో తిరిగి చురుకుదనాన్ని పొందడంలో సహాయపడే దిశగా ఒక అర్థవంతమైన అడుగు. ఇది స్టార్ హాస్పిటల్స్ లోని మా రోగులు శస్త్రచికిత్స తర్వాత కలిగిన మార్పును గమనిస్తారు.రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ గేమ్ ఛేంజర్ ఈ నెక్స్ట్ జనరేషన్ రోబోటిక్ సర్జరీ వ్యవస్థ కీళ్ల భర్తీలు ఎలా నిర్వహించబడుతున్నాయో పరివర్తనాత్మక మార్పును సూచిస్తుంది.24 గంటల్లోపు నడవగలగడం– చాలా మంది రోగులు శస్త్రచికిత్స తర్వాత 24 గంటల్లోపు నడవడం ప్రారంభించాలని, కోలుకునే సమయాలను వేగవంతం చేయాలని ,వారి కదలికలను త్వరగా పునరుద్ధరించాలని ప్రయత్నిస్తారు. నిరూపితమైన ఇంప్లాంట్ సిస్టమ్స్ సహాయంతో – ప్రపంచ వ్యాప్తంగా విశ్వసనీయమైన టైం–టెస్టెడ్ మోకాలి ఇంప్లాంట్ వ్యవస్థలతో అనుసంధానించ బడుతుంది, శస్త్రచికిత్స ఖచ్చితత్వాన్ని మాత్రమే కాకుండా దీర్ఘకాలిక మన్నిక,కీళ్ల స్థిరత్వం రోగి కి అత్యంత సంతృప్తిని కూడా నిర్ధారిస్తుంది. ఫ్యూచర్–రెడీ ప్లాట్‌ఫామ్ –సిస్టమ్ యొక్క సాఫ్ట్‌వేర్ స్కేలబిలిటీ కోసం రూపొందించబడింది. భవిష్యత్తులో తుంటి ఇతర కీళ్ల మార్పిడి విధానాలకు మద్దతు ఇచ్చేలా అప్‌గ్రేడ్ చేయగలదు, ఇది సమగ్ర ఆర్థోపెడిక్ సంరక్షణలో దీర్ఘకాలిక పెట్టుబడిగా మారుతుంది. నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్ మేరెడ్డి రోబోటిక్ సర్జరీ ఎలా పనిచేస్తుందో వివరించారు. సిస్టమ్ రియల్ టైమ్‌లో వర్చువల్ 3డి మోడల్‌ను ఎలా సృష్టిస్తుందో ఆయన వివరించారు.రోబోట్ ఇంప్లాంట్‌ను ఖచ్చితత్వంతో సమలేఖనం చేయడంలో సహాయం చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది రోగులకు మెరుగైన కీళ్ల సమతుల్యత మరియు దీర్ఘకాలిక ఫలితాలను నిర్ధారిస్తుంది,అదే సమయం లో శస్త్రచికిత్స తర్వాత నొప్పి సమస్యలను తగ్గిస్తుందన్నారు. నానక్‌రామ్‌గూడ లోని స్టార్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేద ప్రకాష్, రోగి యొక్క అంతర్గత ప్రభావాన్ని హైలైట్ చేశారు.,“సాంకేతికత అనేది అది అందించే సంరక్షణకు సహాయపడేంత మంచిది అన్నారు . స్టార్‌లో,మా దృష్టి ఎల్లప్పుడూ రోగికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ రోబోటిక్ వ్యవస్థ మానవ స్పర్శతో అధునాతన సంరక్షణను అందించే మా సామర్థ్యాన్ని బలపరుస్తుంది – ఇక్కడ భద్రత, సౌకర్యం మరియు దీర్ఘకాలిక ఫలితాలు అన్నీ ప్రతి ప్రక్రియలో ఆలోచనాత్మకంగా విలీనం చేయబడతాయి.”హైదరాబాద్ హెల్త్‌కేర్ జర్నీలో ఒక మైలురాయి ఈ ప్రారంభం స్టార్ హాస్పిటల్స్ నానక్‌రామ్‌గూడను దక్షిణ భారతదేశంలోని రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అందించే కొన్ని ఉన్నత కేంద్రాలలో ఒకటిగా నిలిపింది. అధునాతన ఆర్థోపెడిక్ కేర్‌కు గమ్యస్థానంగా స్టార్ ధృవీకరిస్తుందని తెలిపారు.

# అల్కాటెల్ మొబైల్ మళ్ళీ భారత్ లోకి ఎంట్రీ నెక్ష్ సెల్ దిక్సన్‌తో కలిసి తయారీ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో తయారీ రంగాన్ని బలోపేతం చేస్తూ, డిజిటల్ ఇండియా లక్ష్యాలను చేరువ చేయడంలో మరో కీలకమైన అడుగు పడింది. 100 శాతం భారతీయ డొమెసైల్ కంపెనీ అయిన నెక్ష్‌సెల్ ఇండియా, డిక్సన్ టెక్నాలజీస్ (ఇండియా) లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ప్యాడ్జెట్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి అడుగుపెట్టింది. ఈ భాగస్వామ్యం కింద, ఆల్కాటెల్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్‌లను దేశీయంగా తయారు చేసి, భారత మార్కెట్లో మళ్లీ ప్రవేశపెట్టనున్నారు.

ప్రఖ్యాత ఫ్రెంచ్ బ్రాండ్ అయిన ఆల్కాటెల్, గతంలోనూ ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన, వినూత్న ఫీచర్లతో కూడిన మొబైల్ ఫోన్లను అందించిన బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. ప్రస్తుతం ఈ బ్రాండ్ నెక్ష్‌సెల్ ఇండియా ఆధ్వర్యంలో భారత్ మార్కెట్లోకి అడుగుపెడుతోంది. ఈ క్రమంలోనే, డిక్సన్ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ ప్యాడ్జెట్ ఎలక్ట్రానిక్స్‌తో కలిసి తయారీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా, ఆల్కాటెల్ బ్రాండ్ యొక్క ఫ్రెంచ్ డిజైన్‌ను భారతీయ తయారీ నైపుణ్యంతో మిళితం చేయడం జరుగుతుంది. ప్యాడ్జెట్ ఎలక్ట్రానిక్స్ ఆధునిక తయారీ కేంద్రాల్లో ఈ ఉత్పత్తులు రూపొందించబడనున్నాయి. ఈ కేంద్రాలు ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు ఆధారిత నాణ్యత నియంత్రణ వ్యవస్థలతో మరియు స్థిరమైన ఆపరేషనల్ విధానాలతో అమర్చబడి ఉన్నాయి. ఇది దేశీయ అవసరాలకు తోడుగా గ్లోబల్ ఎగుమతులకు తగిన తయారీ సామర్థ్యాన్ని అందించనుంది. ఈ సందర్భంగా నెక్ష్‌సెల్ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంశ్ రాథీ మాట్లాడుతూ, “ఈ భాగస్వామ్యం ద్వారా ఆల్కాటెల్ ఫోన్‌లను ‘మేక్ ఇన్ ఇండియా’ విధానంలో తయారు చేయడం ప్రారంభించబోతున్నాం. డిక్సన్ టెక్నాలజీస్ ఈఎంఎస్ నైపుణ్యం మా లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషించనుంది. మొదటి విడత నుంచే మేము మా సొంతంగా అభివృద్ధి చేసిన పేటెంట్ పొందిన డిస్ప్లే



టెక్నాలజీని భారత తయారీ పరికరాల్లో ప్రవేశపెడుతున్నందుకు గర్విస్తున్నాం” అని తెలిపారు. అలాగే నెక్ష్‌సెల్ ఇండియా వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ సంజీవ్ రాథీ మాట్లాడుతూ, “మేము డిక్సన్ యొక్క అనుబంధ సంస్థతో కలిసి పనిచేయడం గర్వకారణం. వారు పరిశ్రమలో ఉన్నతమైన తయారీ ప్రమాణాలతో పేరు తెచ్చుకున్న సంస్థ. నాణ్యత, వినూత్నత, వినియోగదారులకు చేరువగా ఉండే ధోరణితో మనం కలిసి స్మార్ట్‌ఫోన్ రంగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయగలుగుతాం,” అని వ్యాఖ్యానించారు.

ఇటీవలికాలంలో భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ‘మేక్ ఇన్ ఇండియా’, ‘ఆత్మనిర్భర్ భారత్’ లాంటి కార్యక్రమాలకు ఈ ఒప్పందం అనుగుణంగా ఉండనుంది. అంతేగాక, దేశీయంగా తయారయ్యే స్మార్ట్‌ఫోన్‌లు, ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగి ఉండేలా తయారవుతుండటంతో, భారత్ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఒక కీలక ఘట్టంగా నిలవనుంది. ఈ భాగస్వామ్యం వల్ల దేశీయంగా అధునాతన డిస్‌ప్లే టెక్నాలజీ, హార్డ్‌వేర్ అభివృద్ధి మరియు తయారీ సామర్థ్యాలు మరింతగా బలపడనున్నాయి. అలాగే భారతీయ వినియోగదారులకు అందుబాటులో ఉండే నాణ్యమైన, నూతనత కలిగిన మొబైల్ ఫోన్‌ల శ్రేణిని అందించేందుకు సంస్థలు సిద్ధమవుతున్నాయి.

## యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించిన రాజీవ్ : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్




కాప్రా, మేజర్ న్యూస్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారత దేశంలో యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీలో ఆయనకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## సంతోషిమానగర్‌లో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమా నగర్ రోడ్ నెంబర్– 7 లో బుధవారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ పర్య టించారు. ఈ సందర్భంగా అధ్వాన్నంగా మారిన రోడ్డు పరిస్థితిని కార్పొరేటర్ దంపతు లు, అభివృద్ధి జరగాలని ఏఈ మధురిమ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... దశాబ్ద కాలంగా కాలనీలో రోడ్లు అభివృద్ధికి నోచు కోలేదని, వెంటనే ఈ రోడ్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవా లని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజు, ఆంజనేయులు, కృష్ణ కుమారి,లక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్లు మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోష్న వివాహవేడుక



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పున్నరేణుక పున్నరాజు కుమ్మరగూడ (సికింద్రాబాద్ ) దంపుతుల పుత్రిక జ్యోష్న–ప్రవీణ్ జంట వివాహం కిశిష్ కన్వెన్షన్ ముషీరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈవేడుకకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అశోక వన్ మాల్‌లో రోబోటిక్ వర్క్‌షాప్‌కు విశేష స్పందన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : చిన్నారుల్లో సాంకేతిక విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా అశోక వన్ మాల్ మరో ముందడుగు వేసింది. ఈ మాల్ ప్రాంగణంలో లీప్ రోబోట్స్ సంస్థతో భాగస్వామ్యంలో ఇంటరాక్టివ్ రోబోటిక్ వర్క్‌షాప్ నిర్వహించారు. టెక్నాలజీ ప్రపంచంలోకి అడుగుపెట్టే చిన్నారులకు ఇది ఒక వినూత్న వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అనేక మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని రోబోటిక్స్ రంగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలను అనుభవపూర్వకంగా నేర్చుకున్నారు. వీరు సెన్సార్లు, మోటర్లు, మైక్రోకంట్రోలర్లు వంటి పరికరాలను ఉపయోగించి రోబోలను నిర్మించడమే కాకుండా, వాటిని ప్రోగ్రామ్ చేయడంలో కూడా తలదూర్చారు. లెగో మైండ్‌స్టార్మ్స్, ఆర్డునో వంటి ప్రసిద్ధ రోబోటిక్ కిట్‌లను ఉపయోగిస్తూ తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. దృశ్య ప్రోగ్రామింగ్ భాషల ద్వారా కోడింగ్ పాఠాలను తెలుసుకోవడంతోపాటు, 3డి ఆబ్జెక్ట్ మేకింగ్, 3డి పెన్ డ్రాయింగ్, రోబో బిల్డింగ్, రోబోటిక్ గేమ్స్ వంటి పలు అంశాలలో పాల్గొని తమ మేధస్సును పదిలపరచుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలను నిపుణులైన బోధకులు నడిపించారు. వారికిచ్చిన కిట్‌ల సహాయంతో పిల్లలు స్వయంగా రోబోలను నిర్మించి, వాటిని ఆదేశాల ప్రకారం పనిచేయేలా ప్రోగ్రామ్ చేయడం ద్వారా ఒక నూతన ప్రపంచాన్ని అన్వేషించే అవకాశం పొందారు. వర్క్‌షాప్ అంతటా పిల్లల ఉత్సాహం చూడముచ్చటగా ఉండగా, తల్లిదండ్రులు ఈ తరహా కార్యక్రమాలు వారి పిల్లల భవిష్యత్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ మా అశోక వన్ మాల్ సందర్శకులకు వినోదంతో పాటు విద్యాత్మక అంశాలను సమకూర్చే లక్ష్యంతో పని చేస్తున్నాం. రోబోటిక్స్ వర్క్‌షాప్ వంటి కార్యక్రమాలు పిల్లల్లో కొత్త విషయాలపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి జట్టుకృషి, ఆవిష్కరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను అలవరచేలా చేస్తాయి. అలాంటి వినూత్న అనుభవాలు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం.” అన్నారు.ఈ వర్క్‌షాప్ ద్వారా చిన్నారుల్లో విజ్ఞానపరమైన ఆసక్తి, పరిశోధనా దృష్టికోణం పెరిగినట్టు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికి తీసేలా ఏర్పాటుచేసిన ఈ వర్క్‌షాప్‌కు తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది.

# ముంపు సమస్య పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాలైన రాజీవ్‌గాంధీనగర్, సఫ్దార్‌నగర్, లక్ష్మినగర్, యూసుఫ్‌నగర్ వంటి పలు ప్రాంతాలు వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతకవలసి వస్తుండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అల్లాపూర్ డివిజన్‌గా కార్పొరేటర్ సబిహాబేగం ఆ ప్రాంతాన్ని అంచలంచలుగా ముంపు ప్రాంతాన్ని నూతన డ్రైనేజీ వ్యవస్తను తీసుకుని వచ్చి ముంపుకు చెక్‌పెట్టేలా చేసింది. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్, లక్ష్మీనగర్, యూసుఫ్‌నగర్ మీదుగా సబ్దార్‌నగర్ వరకు ప్రవహించే స్ట్రామ్ వాటర్ నాలా ద్వారా వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై ముందే దృష్టిపెట్టిన కార్పొరేటర్ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. జిహెచ్ఎంసి, ఎస్ఎన్‌డిపి అధికారులు ఎఇ శ్రీనాథ్‌రెడ్డి, డిఇ రాజ్యలక్ష్మిలతో కలిసి డివిజన్‌లో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడి ఎక్కడెక్కడ వరద సమస్య తలెత్తుందో తెలుసుకుని నివారణ చర్యలు చేపడుతున్నారు. వర్షాలు మొదలయ్యేనాటికి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సఫ్దార్ నగర్ నాలా విస్తరణతో సున్నం చెరువు, మైసమ్మ చెరువుల నుంచి వచ్చే వరదముప్పు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరద సమస్యలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకుంటున్న కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్‌కు స్థానికులు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫ్దార్‌నగర్ బస్తీ అధ్యక్షుడు హమీద్, సయ్యద్ రియాజ్, అస్లంబేగ్, బాబా, మల్లేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బోరుబావి సీజ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. అనుమతి లేకుండా వేసిన బోరు బావిని రెవెన్యూ శాఖ అధికారులు సీజ్ చేశారు. డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌లో సంబంధిత శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంటి యజమాని ఇంటి ముందు రోడ్డులో బోరు వేస్తున్నాడన్న సమాచారం మేరకు ఆదివారం రెవెన్యూ శాఖ సిబ్బంది బోరుబావిని సీజ్ చేశారు. రెవెన్యూ శాఖ అధికారుల సూచనలను కాతరు చేస్తు కొందరి అండ చూసుకొని ఇంటి యజమాని వేసిన సీల్ తొలగించడంతో పాటు మోటర్ ఫిటింగ్ పనులు జరుపుతున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆర్ఐ రాజిరెడ్డి బుదవారం సిబ్బందితో వచ్చి బోరుబావిని సీజ్ చేస్తు అనుమతులు లేకుండ అదికుడా రోడ్డులో ఇలా బోరు వేయడం చట్ట విరుద్ధం నిబంధనలు పాటించ కుండ బోరు వేయు వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విఆర్ కాలనీలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ పరిధిలోని విఆర్ కాలనీ లో బుధవారం కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా చేపడుతున్నసీసీ రోడ్డు పనులను ఆమె, కాలనీవాసులు, నాయకులు, అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....కాలనీవాసుల వినతి మేరకు350 మీటర్ల సిసి రోడ్డు పనులను చేపట్టామని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. తాము అడిగిన వెంటనే సీసీ రోడ్డు వేయించిన కార్పొరేటర్ కి, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ : జగదీశ్వర్ గౌడ్, జేరిపేటి జైపాల్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ లు పార్టీ శ్రేణులతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రజల కోసం వారి కుటుంబం ఎన్నో త్యాగాలు చేసారన్నారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.రాజీవ్ గాంధీ భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత,ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి. గ్రామీణ అభివృఎద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృఎష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ , గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,బాప్పక యాదగిరి,మారేలా శ్రీనివాస్,జహంగీర్,నగేష్ నాయక్,మహిళల అధ్యక్షులు,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,ఆయాజ్ ఖాన్,శేఖర్ ముదిరాజ్,నరేందర్ గౌడ్,సౌందర్య రాజన్,విజయ్ భాస్కర్ రెడ్డి,,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీకి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్‌గాంధీ అని, టెలీకమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు, ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసిన మేదావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ్మా యాదవ్, ఐనాల వినయ్ పటేల్, దూదిపాల శివ, రియాజ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072